విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 18 అక్టోబరు, 2025 4 పేజీలు

రామతీర్థం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు: మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలయ పాలక మండలి చైర్మన్గా అత్తిరాల సురేష్ ను సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సమక్షంలో ఆలయ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పాలక మండలి లో పాల్గొనే అవకాశం దక్కటం నా పూర్వజన్మ సుకృతం అన్నారు నా ఎన్నికల ప్రచారం రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండే మొదలు పెట్టానని అన్నారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు పాలకవర్గం ఆలయం చుట్టూ పరిశుభ్రం చేయించాలని అన్నారు. అలాగే ఆలయ భూములు ఆస్తులను పరిరక్షించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మల్లికార్జునరెడ్డి విడవలూరు మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి సీనియర్ తెలుగుదేశం నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి ఆవుల వాసు నాటార విజయ్ కుమార్ పెద్ద సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కమిషనర్‌కు మున్సిపల్ వర్కర్స్ సమ్మె నోటీస్ అందజేత

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ నవంబర్ మూడో తేదీన ప్రారంభమయ్యే నిరవధిక సమ్మె లో భాగంగా మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ టౌన్ కార్యదర్శి బెల్లంకొండ హజరత్తయ్య మాట్లాడుతూ నవంబర్ మూడవ తేదీన ప్రారంభమయ్యే నిరవధిక సమ్మె ముఖ్య ఉద్దేశం మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తూ మరణించిన స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఔట్సోర్సింగ్ విధానంలో వెంటనే తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి డి ఏ ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని , అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం 12వ పి.ఆర్.సి ప్రకటించి ఐ ర్ 30% ఇవ్వాలని, మున్సిపల్ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయడమే ఈ నిరవధిక సమ్మె ముఖ్య ఉద్దేశమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి టౌన్ కార్యదర్శి బెల్లంకొండ హాజరత్తయ్య, ప్రచార కార్యదర్శి దొమ్మరాజు వాసు,నాగేంద్ర, ట్రెజరర్ ఎం. చెంచయ్య, షేక్ రఫీ, పాల్గొన్నారు.

జిల్లాలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కలిసి కృషి చేద్దాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలో కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.కుష్టు వ్యాధి కేసులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నందున, ప్రచారాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికిగాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం ద్వారా కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. ప్రతి గ్రామం, వార్డులో కుష్ఠు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, అను మానిత కేసులను వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజే యాలని ప్రజలను కోరారు. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ కుష్ఠు రహిత జిల్లా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంనకు సంబంధించిన వాల్ పోస్టర్లు లను డి యం హెచ్ ఓ సుజాత ఇతర అధికారులతో కలసి కలెక్టర్ ఆవిష్క రించారు. ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ సుజాత, జిల్లా టిబి నిర్మూలన అధికారి ఖాదర్ వలి, డి ఈ ఓ బాలాజీ రావు, ఐసిడి యస్ పిడి హేమా సుజన్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి పాల్గొన్నారు.

అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ 11 కోట్ల 50 లక్షల రూపాయల టర్నోవర్ తో లాభాల బాటలో ఉందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెం గ్రామంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ సొసైటీ ఎంపీఎఫ్‌సీ గౌడౌన్ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నాబార్డ్ నుంచి 40 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని నిర్మాణం చేపట్టి సగంలో వదిలేసిన గుండాలమ్మ పాళెం సొసైటీ గౌడౌన్ను కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక పూర్తి నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోనికితెచ్చామన్నారు.ఏ పంటైనా కోతలయ్యాక మార్కెట్‌లో ధరలు తక్కువగా ఉంటాయని గోదాములలో ధాన్యాన్ని నిల్వ చేయడం ద్వారా, రైతులు మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఎంపీఎఫ్‌సీ గోదాములో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులనే కాకుండా, ఎరువులు, విత్తనాలతో పాటువ్యవసాయ పనిముట్లనుకూడా నిల్వచేసుకోవచ్చన్నారు. ఈ గోదాములు శాస్త్రీయ పద్ధతులలో నిర్మించడంతో నిల్వ చేసే వ్యవసాయ ఉత్పత్తులకు తేమ, పురుగులు, ఎలుకల నుండి పంటకు నష్టం జరగకుండానివారించవచ్చన్నారు. రైతులు తమ పంటను గోదాములో నిల్వ చేయడం ద్వారా బ్యాంకులుతక్కువ వడ్డీకిరుణాలుపొందవచ్చన్నారు.గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ పరిధిలో 1 వెయ్యి 32 మంది సభ్యులున్నారని గత ఆర్థిక సంవత్సరంలో 8 కోట్ల 95 లక్షల రూపాయలు స్వల్ప కాలిక, 22 లక్షల దీర్ఘ కాలిక రుణాలిచ్చి రైతులకు ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. రైతులకు 2 కోట్ల 50 లక్షల క్రాప్ లోన్స్ యిచ్చి 6 లక్షల ఆదాయంలో వున్న గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ భవిషత్తులో యింకా మెరుగైన పనితీరు కనబర్చి రైతులకు బాసటగా నిలవాలని కొత్తగా ఎన్నికైన సొసైటీ కార్యవర్గానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ బద్వేలు వినీల్ రెడ్డి, సొసైటీ కార్యవర్గ సభ్యులు పల్లంరెడ్డి సాయి మోహన్ రెడ్డి, పంది శ్రీనివాసులు, ఎంపీటీసీ గరికపాటి రాజా, కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు అమరేంద్ర రెడ్డి, మందపాటి రమణారెడ్డి,కరకట్టమల్లికార్జునలతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు మండల టిడిపి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల

సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి నవంబర్ 3వ తేదీ రాష్ట్రవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. అందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు బూసి సురేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని తదితర సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ రాష్ట్రవ్యాప్త సమ్మెను పిలుపునివ్వడం జరిగిందని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్త సమ్మెతో పాటు స్థానిక మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సైతం ఈ సమ్మెలో పరిష్కరించాలని డిమాండ్ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ మాట్లాడుతూ నవంబర్ మూడో తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో విధులకు హాజరుకాకుండా సమ్మెలో పాల్గొంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ మాట్లాడుతూ కందుకూరు పా మున్సిపల్ లో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు మరణించి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికే వారి ప్లేసులో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించలేదని ఇక స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని ఈ డిమాండ్ తో సమ్మెకు పోవడం జరుగుతుందని అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పులి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపి డాక్టర్ల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని బాలాజీ కళ్యాణ మండపంలో శుక్ర వారం మండల కన్వీనర్ డాక్టర్ ఖాదర్ భాషా,నెల్లూరు జిల్లా ఆర్ ఎం పి అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ మస్తాన్ బాబు,డాక్టర్ పుల్లయ్య అద్వార్యంలో ఆర్ ఎం పి డాక్టర్ల అత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నకు ముఖ్య అతిధి గా నెల్లూరు జిల్లా ఆర్ ఎంపి డాక్టర్‌లో అధ్యక్షులు ఎం.మహేష్ రెడ్డి పాల్గోన్న కార్యక్ర మంలో పలు విషయాలపై చర్చిం చడం జరిగింది. అనంతరం రాపూ రు ప్రభుత్వ వైద్య శాల డెవలప్ మెంట్ కమిటి సభ్యులు డాక్టర్ గజరా వేణుగోపాల్ ని జిల్లా ఆర్ఎం పి అధ్యక్షులు ఎం.మహేష్ రెడ్డి, సభ్యులు ఘనంగా సత్కరించారు. అత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - మర్రిపాడు: మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ రాష్ట్రపతి భారతరత్న గ్రహీత శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల కు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను జిల్లా ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్ కె. రషీద్ అందజేస్తారని మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ రహమతుల్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు షేక్ ఖాజావలి,సయ్యద్ నాయబ్,ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -కావలి: దేశంలోపెరుగుతున్న పేదరిక నిర్మూలపై అవగాహన పెంచుకొని ఆర్థికంగా సామాజికంగా సాంఘికంగా నిరుపేదలు అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం కావలి పట్టణం ముసునూరు మరి చెట్టు గిరిజన కాలనీలోని నిరుపేద గిరిజనులు పట్టణంలోనిఇళ్లల్లో పాసి పని చేసుకుని నిరుపేదలుగా జీవిస్తున్న గిరిజనులకు ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. అతిథిగా విచ్చేసిన మాలకొండ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజనులు సాంఘికంగా సామాజికంగా వెనుకబడిపోయి ఇప్పటికీ సంచారవృత్తులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలు బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పించి సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని ప్రభుత్వ సహకారం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చందాలనికోరినారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర యానాది సంఘాల మహాకూటమి ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజనులకు ప్రభుత్వాలు మరియు ఐటిడి ఏ ప్రాజెక్టులు కలిసికట్టుగా గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి పేదరికంలో మగ్గిపోతున్న గిరిజనులను చైతన్య పరిచి అభివృద్ధి ఫలాలు అందించి వారిని దారిద్ర రేఖను అధిగమించి అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరినారు ప్రజాప్రతినిధులు అధికారులు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిరంతరం గిరిజనులు నివసించే ప్రాంతాలను సందర్శించి వారిని చైతన్య పరిచి అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లినప్పుడే పేదరికం నిర్మూలించి ఉంచటం సాధ్యమవుతుంది తద్వారా ప్రభుత్వాలు ప్రగతి బాటన నడుస్తాయని అభివృద్ధి చెందుతా యని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీకి సంబంధించిన మహిళలు పాల్గొన్నారు

దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద 16 రోజుల పండగ

విశాలాంధ్ర-లింగసముద్రం : లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో సిద్ధి పొందిన శ్రీ దత్తాత్రేయస్వామి వారి మందిరం వద్ద దసరా నవరాత్రులు సందర్భంగా భవాని కంకణదీక్ష తీసుకున్న స్వాముల చేత విజయదశమి రోజున పండరి భజన చేసి అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు.శుక్రవారం అమ్మవారికి 16 రోజుల పండుగ కార్యక్రమాలు నిర్వహించి అగ్నిగుండంపై ఏర్పాటు చేసినటువంటి గుడ్డను తీసి భక్తులకి అందజేశారు. వచ్చిన భక్తులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పై కార్యక్రమంలో దీక్ష తీసుకున్న భక్తులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

న్యాయమూర్తి మీద దాడి రాజ్యాంగంపై దాడే: ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి

విశాలాంధ్ర -రాపూరు : మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకుల సూచనల మేరకు అక్టోబర్ 7 తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ మీద జరిగిన దాడికి నిరసన గా శుక్రవారం రాపూరు లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల నాయకులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీనీ నిర్వహించారు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ మీద జరిగిన దాడిని ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో దాడిని ఖండిస్తూ రాపూరు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి నాయకులు నిరసన ర్యాలీ నిర్విస్తూ దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అలాగే ఆ జరిగిన పరిస్థితులు యొక్క వాస్తవాన్ని అర్థం చేసుకొని ఎవరైతే దానికి పాల్పడ్డారు వారి మీద కఠిన చర్యలు తీసుకునే దాకా ఎంఆర్పిఎస్ నిద్రపోదని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయుట కు ఎప్పుడూ వెనకడుగు తీయదని తెలియజేశారు. ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ దళితుడు అవ్వడం వల్ల ఆయన మీద జరిగిన దాడి అనాగరికమైన చర్యని ఒక దౌర్భాగ్యమని ఒక దాష్టికానికి దారి తీస్తుందని తెలిపారు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగినటువంటి దాడి నీ ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల టౌన్ నాయకులు రాపూరు ఎమ్మార్వో వినతి పత్రాన్ని అందజే శారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు పచ్చి గళ్ళ ప్రేమ్ కుమార్ మాదిగ ఎంఎస్పీ మం డల అధ్యక్షులు నిప్పట్లపల్లి రత్న య్య మాదిగ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బక్కా శివశంకర్ మాదిగ ఎంఆర్పిఎస్ ప్రచార కార్యదర్శి నిప్ప ట్లపల్లి పెంచల ప్రసాద్ మాదిగ ఎం ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ చింతకుం ట శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు ఆదూరి దేవరాజ్ మాదిగ, అధికార ప్రతినిధి పెంచలయ్య మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చిగల వెంకటరమణ మాదిగ , ఎంఎస్పి సహాయ కార్యదర్శి శ్రీరాములు మాదిగ, కూనిపోగు అంకయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాధాకృష్ణ మందిర కార్యాలయ ఏర్పాటుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర- ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం యాదవ వీధిలో వెలిసి ఉన్నటువంటి రాధాకృష్ణ కార్యాలయ ఏర్పాటుకు బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, బొమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి జ్ఞాపకార్థంగా బొమ్మిరెడ్డి అరవిందమ్మ చేతుల మీదుగా, మూడు లక్షల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా అరవిందమ్మ మాట్లాడుతూ రాధాకృష్ణ మందిరం కు సంబంధించిన ఈ కార్యాలయం ఏర్పాటుచేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి దేవుని కార్యక్రమాలకు నన్ను సంప్రదించడం నా పూర్వజన్మ సుకృతమంగా బావిస్తున్నాను. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి, డాక్టర్ షకీలా, డాక్టర్ గీతిక, వాళ్ల సహకారంతో రాధాకృష్ణ మంది రం కు సంబందించిన కార్యాలయం పూర్తి అయిందని, వాళ్లకి మా ఆలయ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతూ, బొమ్మిరెడ్డి కుటుంబం ఆత్మకూరు ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆత్మకూరు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిరెడ్డి అరవిందమ్మ, డాక్టర్ ఆదిశేషయ్య, 14వ వార్డ్ కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య, వంటేరు మల్లికార్జున, సాధిక్ హుస్సేన్, పాల్గొన్నారు.

ఘనంగా కూటమినేత మనవడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం కొలనుకుదురు మైనార్టీ కూటమి నేత అల్లాబాషా మనవడు రెండవ పుట్టినరోజు వేడుకలు గూడూరులోని వనజ కృష్ణ కళ్యాణ మండపంలో ఆడంబరంగా గురువారంనిర్వహించారు బంధు మిత్రులు గ్రామస్తులు ఈ పుట్టినరోజు కార్యక్రమానికి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు చిన్నారి పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సవాల మధ్య విన్నూత్న డెకరేషన్ లో నిర్వహించడం గమనార్హంఈ కార్యక్రమానికి పాలు రాజకీయ నేతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

పాము కాటుకి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కలువాయి : పాము కాటుకి వ్యక్తి మృతి చెందిన సంఘటన కలువాయి మండలం మాదన్నగారి పల్లి లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దండు పెంచలయ్య(48) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాలకృత్యాల కోసం బయటికి వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చేసరికి స్పృహ తప్పి నోటిలో నుండి నురగ రావడంతో కుటుంబ సభ్యులుకలువాయి లోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమాచారం నిమిత్తం ఎస్ఐ కోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గవాయ్ మీద దాడిని ఖండిస్తూ ఎమ్మార్వోకి వినతి

విశాలాంధ్ర -కందుకూరు : ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు...అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైనా భారత దేశంలో అత్యునత న్యాయ స్థానం సుప్రీం కోర్టులో ఒక కేసు విచారణ సందర్భంగా నిండు సుప్రీం కోర్టులో న్యాయ వ్యవస్థకే అత్యునతమైన స్థానం వంటి సుప్రీం కోర్టు- చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా అయినటువంటి. బి ఆర్ గావాయ్ మీద బూటు విసిరి తమ ఉన్మాద చర్యను ఈ దేశానికీ, ఈ ప్రపంచానికి చూపిన సీనియర్ అడ్వెకేట్ రాకేష్ కిషోర్ పై సుమోటు కేసు పెట్టి తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిరసన ర్యాలీ లో గౌడపేరు కాంతారావు మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు.చదలవాడ కిట్టు మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా కో కన్వీనర్. రావినూతల ముత్తు మాదిగ ఎంఎస్పి కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్. చదలవాడ వినయ్ మాదిగ కందుకూరు మండలం ఇంచార్జ్. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర-కావలి సంయుక్త సేవా సంస్థ సేవలను అభినందించిన మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమంలో భాగంగా కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనల మేరకు ఈ రోజు శుక్రవారం కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సభ్యుల సహకారంతో 23 బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయలు వితరణ చేయడంతో పాటు పిల్లల పేర్లు మీద ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నేడు పేదరిక నిర్మూల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి 4 కార్యక్రమంలో భాగంగా 23 బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు బియ్యం కూరగాయలు అందజేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయాన్ని అందజేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్, డాక్టర్ బి సతీష్, వేలూరు జయచంద్ర నాయుడు, నరసింహారావు,సి శారద జి సత్యానందం లను సంస్థ ద్వారా ఘనంగా సన్మానించడం జరిగింది.

ఉపాధి కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర -నెల్లూరు : జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు ఇకనుండి ఈ కేవైసీ, జాబ్ కార్డు తప్పనిసరిగా అవసరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగమణి, జాతీయ ఉపాధి హామీ పథకం మండల ఏపీఓ మధు లు తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలో ఇప్పటివరకు 7 కుటుంబాలు 12,400 మంది వ్యక్తిగత జాబ్ కార్డు కలిగి ఉన్నారు అన్నారు. అక్టోబర్ 20వ తేదీ నుండి జాతీయ ఉపాధి పనులు చేసుకోవాలనుకునే కూలీలకు ఫోటో అటెండెన్స్, ఐరిష్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. జాబ్ కార్డు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులయ్యే అవకాశం ఉంటుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఒక్కటి కూడా వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఇప్పటివరకు జాబ్ కార్డు ఒకరిది, పనిలో మరొకరు చేసుకుంటూ ఉండే వారు కొందరు ఉండే వారిని అలాంటి వారికి చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకుని వచ్చింది అన్నారు. ఉదయం పని ప్రారంభం కాగానే ఫోటో తీయడం జరుగుతుందని, పని ప్రారంభమైనప్పటినుండి రెండవ పర్యాయం 4:00 సమయంలో మళ్లీ ఫోటోలు తీయడం జరుగుతుందని తెలిపారు . రెండు పర్యాయాలు ఫోటోలు తీసినప్పుడు ఒకే వ్యక్తి ఆ ఫోటోలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పని మొదలు కాగానే ఫోటో తీసిన తర్వాత ఎవరైనా పనుల్లోకి వస్తే అలాంటి వారికి అటెండెన్స్ ఉండదని ఆయన తెలిపారు.కావున తప్పనిసరిగా ఉపాధి హామీ కూలీలు జాబ్ కార్డుతో పాటు ఐరిస్తో కూడిన ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే క్యాటిల్ షెడ్ నిర్మాణానికి పేర్లు నమోదు చేసుకున్న వారు అక్టోబర్ 31 లోగా పనులు పూర్తి చేసుకోవాలని లేకుంటే ఇప్పటికే పేరు నమోదు చేసుకుని పనులు మొదలు పెట్టని వారి పేర్లు ప్రభుత్వం తొలగించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి- జనసేన ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ముత్తుకూరు: గత రాత్రి నుండి ఉదయం వరకు కురిసిన వర్షం కారణంగా ఉరుములు మెరుపులతో పిడుగు పడటంతో వ్యక్తి మరణించిన సంఘటన వెంకటాచలం మండలం శ్రీకాంత్ కాలనీలో చోటుచేసుకుంది.జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ గత అర్ధరాత్రి కురిసిన ఉరుముల మెరుపులతో కురిసిన వర్షం కారణంగా శ్రీకాంత్ కాలనీలో పిడుగు పడిందని, అనగా గురువారం తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాలకి ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పూరిగుడిసె పై పడింది.ఆ ఇంట్లో నిద్రిస్తున్న అమ్ముట మస్తానయ్య అక్కడికక్కడే మరణించడంతోపాటు మొబైల్ ఫోన్ పగిలిపోవడం ,స్విచ్ బోర్డులు కాలిపోవడం, చంటి బిడ్డ చెవుకి చిన్న దెబ్బ తగలడం జరిగిందన్నారు.ఈ విషయం ఉదయం తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించి మట్టి ఖర్చుల నిమిత్తం అయిదు వేల రూపాయలను జనసేన పార్టీ నుంచి ఆ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.. దీంతోపాటు ప్రభుత్వం నుంచి కూడా స్థానిక సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా విషయం తెలియజేయడంతో పాటు ప్రభుత్వం నుంచి కూడా ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు. కూటమి ప్రభుత్వం పేదల కోసం ఇబ్బందుల్లో ఉన్న వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు పినిశెట్టి మల్లికార్జున్ సందూరి శ్రీహరి పొట్లూరు సుబ్రహ్మణ్యం మరియు స్థానికులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సురక్ష యాప్‌తో గుట్టు రట్టు చేయవచ్చు: ఎక్సైజ్ సీఐ

విశాలాంధ్ర-నెల్లూరు: తోటపల్లి గూడూరు మండలంలోని మద్యం షాపులపై ఉన్న అపోహలను తొలగించడానికి సురక్ష యాప్ ద్వారా గుట్టు ,రట్టు చేయవచ్చని ఎక్సైజ్ సీఐ జీ వి .ప్రసాద్ రెడ్డి శుక్రవారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ కమిషనర్ మరియు ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు సురక్ష యాప్ పై ,ప్రజలలో అవగాహన కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.కల్తీ మద్యం పై ఉక్కు పాదం మోపడమే ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజలు కొనుగోలు చేస్తున్న బాటిల్ పై స్కాన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అని డౌన్లోడ్ చేయొచ్చన్నారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేయాలని తెలిపారు.దీని ద్వారా నకిలీ మద్యాన్ని, సారాయిని పూర్తిస్థాయిలో నిరోధించవచ్చని తెలిపారు .అక్రమంగా మద్యం అమ్మిన 9440902526 ఫిర్యాదు అందించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం-దీపాలతో పండుగ చేసుకుందాం

విశాలాంధ్ర - పొదలకూరు: పర్యావరణాన్ని కాపాడుతూ దీపాలతో పండుగ చేసుకుందామని ఉపాధ్యాయులు సుధాకర్ రావు అన్నారు. పొదలకూరు మండలం బిరదవోలు చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎం. సుధాకర్ రావు పర్యావరణ అనుకూల దీపావళి పండుగ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, దీపాలతో పండుగ చేశారు. పర్యావరణ కలుషితం ఎక్కువ అవుతున్నా ఈ రోజుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే పర్యావరణ అనుకూల దీపావళి జరుపుకోవాలి. దీనికోసం మనం టపాసులు కాల్చుకోకుండా వాటి బదులు దీపాలు వెలిగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన

విశాలాంధ్ర-కలువాయి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు కలువాయి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 7 న సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి బిఆర్ గవాయి పై బూటు విసిరిన రాకేష్ కిషోర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటికి అతనిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఎవరి హస్తము ఉందో తెలియటం లేదని అతన్ని తక్షణమే అరెస్టు చేయాలని తహసీల్దార్ డి. వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. దళితుల పక్షాన ప్రభుత్వాలు నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి నియోజకవర్గం ఇంచార్జీ చింతకుంట అంకయ్య మాదిగ, ఎమ్ ఈ ఎఫ్ జిల్లా కార్యదర్శి చి హెచ్ నరసయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దండు భార్గవ్, మంగళ రాజకుమార్, దండు ప్రసాద్, పుల్లె రామకృష్ణ, వర్ల మల్లెం కొండయ్య, కలువాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లను రక్షిద్దాం- ఆడపిల్లను చదివిద్దాం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలంలోని కేజీబీవీ పాఠశాల నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవం లలో భాగంగా శుక్రవారం సిడిపిఓ కే ఉషారాణి సూచనల మేరకు కేజీబీవీ ప్రిన్సిపాల్ వి అరుణ అధ్యక్షతన సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలకల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. బాలికలకు విద్యా పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ బలవంతపు బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి అరుణ మాట్లాడుతూ స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని బాలికల రక్షణను మన అందరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఇంటికి వెలుగు ఆడపిల్లే నని బాల్యవివాహాలను బాల్యవివాహాలను పూర్తిగా అడ్డుకట్ట వేయడం అందరి బాధ్యత అని అన్నారు.బాలికలు ఉన్నతమైన విద్యను అభ్యసించి అన్ని రంగాలలో ఆ అభివృద్ధి చెందాలని సూచించారు.బాలికల చేత భేటీ బచావో బేటి పడావో ప్రతిజ్ఞను చేయించి ప్లకార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ సునీత, ప్రిన్సిపాల్ వి. అరుణకుమారి, ఉపాధ్య యులు పి.సుజాత,జి. ఝాన్సీ రాణి ఎం. సునీత, అంగన్వాడి వర్కర్లు కృష్ణకుమారి,సుజాత బాలికలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకునికి నివాళులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పార్టీ అభిమాని దారా చిట్టి అనారోగ్య కారణాలతో మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో గురువారం కరేడు గ్రామంలోని వారి నివాసంలో దారా చిట్టి మృతదేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఒక మంచి కార్యకర్తని కోల్పోయామని పార్టీకి తీరని లోటని అన్నారు..నివాళులు అర్పించిన వారిలో కారుమంచి పెనుగొండయ్య, పామంజి పోలిశెట్టి, కరేటి గోపాల్, పున్నేపల్లి చిన్నయ్య నాలం సుధాకర్, గంజి యలమంద య్య,ధన్యాసి వెంకటేశ్వర్లు, దారా శ్రీనివాసులు, కారుమంచి ప్రకాశం తదితరులు ఉన్నారు.

13 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: రాష్ట్రంలో ఒక బలమైన నాయకుడు, అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల అనుభవజ్ఞుడు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమ దిశగా దూసుకెళ్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వలేటివారిపాలెం మండలంలోని అంకభూపాలపురం గ్రామంలో వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మొత్తం 13 కీలక కుటుంబాలు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసి, శుక్రవారం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు వారికి పసుపు కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అభివృద్ధి కోసమే ఇంటూరి నాయకత్వంలోకి

పార్టీలో చేరిన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వంలో పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరుతున్నామని తెలిపారు.

కొత్త-పాత నాయకులు సమన్వయంతో పని చేయాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త పాత నాయకులందరూ కలిసి సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

పార్టీలో చేరిన నాయకులు

వైఎస్సార్సీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో బొమ్మారెడ్డి తిరుపతి రెడ్డి, ప్రగరు వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి కొండారెడ్డి, చింతల చెరువు నారాయణరెడ్డి, బొమ్మారెడ్డి వెంకట నారాయణ, బొమ్మారెడ్డి వెంకటరెడ్డి, చింతల చెరువు వినోద్, తాతిరెడ్డి వెంకటనరసయ్య, శ్యామల పెదలక్ష్మయ్య, శ్యామల చినాలక్ష్మయ్య, అలవల నరసిం హారెడ్డి, అక్కి నారాయణ, నలబోతుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్ర మంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షు లు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ మాలకొండయ్య, ప్రగడ మోహన్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం ఇతర నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ల సమ్మెకు సిబ్బంది మద్దతు

విశాలాంధ్ర-కలువాయి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యందు విధులు నిర్వహిస్తున్న వైద్యులు, పీజీ సేవల కోట పెంపు, నోషనల్ ఇంక్రిమెంట్లు, టైం బాండ్ ప్రమోషన్ కోసం చేస్తున్నటువంటి పోరాట సమ్మెకు మద్దతుగా వారికీ శుక్రవారం కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో ధరించి మద్దతు తెలియజేశారు.

ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర – పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని మాపిల్ రిడ్జ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కాకరవత్తులు, చిచ్చుబుడ్లు వెలిగించి, తోటి విద్యార్థులతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎండి పి మురళి రెడ్డి, హెడ్మాస్టర్ నర్గీష్ జహాన్ లు మాట్లాడుతూ మనుషులలోని అజ్ఞానపు చీకట్లు తొలగించి, సన్మార్గం వైపు నడవాలని దీపపు వెలుగు తెలియజేస్తుందని పేర్కొన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.దీపావళి పండుగ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఆవాజ్ బుచ్చిరెడ్డిపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దామరమడుగు లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా 8, 9, 10 విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. 72 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఓ వెంకటేశ్వర్రావు ,ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఖాదర్ సా, షేక్ రసూల్,మదన్ మోహన్, రమాదేవి,పద్మ వతి, మల్లీ కార్జున, అక్బర్ వారి పర్యవేక్షణలో వ్యాసరచన పోటీలో నిర్వహించడం జరిగింది. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, మండల కార్యదర్శి షేక్ మునీర్, మండల ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, సహాయ కార్యదర్శి షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర–వలేటివారిపాలెం: వలేటి వారిపాలెం మండలం కళవళ్ల గ్రామంలో అబ్బూరి గంగయ్య కుమారుడు శ్రీనివాస్ వివాహ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు, నార్నే రోశయ్య, మోదేపల్లి నారాయణ, మోదేపల్లి మాలకొండయ్య మరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు-భయం గుప్పెట్లో ప్రజలు-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లో వీధి దీపాలు వెలగడం లేదు, వివరాల్లోకి వెళితే కలువాయి గ్రామంలో, హరిజనవాడ , అరుంధతి వాడ, బెస్త పాలెం , నాయి బ్రాహ్మణ కాలనీ, వెంకయ్య స్వామి గుడి,బస్టాండ్ సెంటర్, పొదలకూరు సోమశిల మెయిన్ రోడ్డు, ఇతర ప్రాంతాల్లో వీధి దీపాలు అలంకారప్రాయంగా ఉన్నాయి, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వీధి దీపాలు గురించి పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు, కొన్ని ప్రాంతాల్లో పట్టపగలే వెన్నెల్లాగా కొన్ని దర్శనమిస్తున్నాయి రాత్రి అయితే చాలు భయం గుప్పట్లో ప్రజలు వీధుల్లో తిరగలేక నానా ఇబ్బందులు పడుతున్నారు, ప్రస్తుతం వర్షాకాలం అవడంతో, క్రిమి కీటకాలు, రోడ్లపై సంచరిస్తున్నాయనీ, కనీసం చిన్నపిల్లలు బయటికి రాలేను పరిస్థితుల్లో ఉన్నారని, ప్రజలు తెలుపుతున్నారు, అంతేకాక వీధుల్లో కుక్కులు ఎక్కువగా ఉండటం వల్ల చిమ్మ చీకట్లో కనిపిపోవడంతో వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-కందుకూరు : సిపిఐ నాయకులు కుర్రా వీరారెడ్డి సతీమణి కీర్తిశేషులు అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ప్రోత్సాహక కార్యక్రమంను సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబులు పాల్గొని గత సంవత్సరం మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలిచిన పాజియాకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 3000 రూపాయలతో పాటు పదవ తరగతి చదువుతున్న 170 మంది బాలికలకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. అనంతరం బాలిక ఉన్నత పాఠశాల సిబ్బంది శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బాలికలకు చదివే భవిష్యత్తు అని, దాంతో ఆత్మగౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క చిన్నారి చదువుపై దృష్టి పెట్టి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చదువులో ఏవైనా తెలియని సమస్య మొదలైనప్పుడు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కరించుకొని చదువుకోవాలన్నారు. చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే మీ తల్లిదండ్రులకు, చదువు నేర్పించిన గురువులకు మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. వీరారెడ్డి మాట్లాడుతూ తన సతీమణి కె అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు వారిలో ఉత్తేజం పెంచేందుకు ఆమె స్మృతిలో విద్యా ప్రోత్సాహం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి వర్ధంతికి కొనసాగిస్తానని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం 10 వ తరగతిలో ఉత్తీర్ణతలు పొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి భార్య అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె స్మృతిలో విద్యా ప్రోత్సాహ కార్యక్రమం చేపట్టటం మంచి పరిణామమని ఆయన అన్నారు. బాలికలకు మనోధైర్యం చదివేనని చదువుకున్న ప్రతి ఒక్క బాలిక సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని ఆయన అన్నారు. ఎటువంటి సందర్భంలోనైనా చదువును వెనక్కి వేయొద్దని ఎన్ని సమస్యలు వచ్చినా చదువుతో ముందుకు సాగాలని ఆయన ఆకర్షించారు. కే వీరారెడ్డి కుమార్తె ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ బాలికలు శ్రద్ధతో చదువుకుంటే ఉన్నత స్థానానికి వస్తారని అందుకు ఉదాహరణ నా తండ్రి నాకు చెప్పించిన చదువుదారే నేను నేడు ఈ స్థానంలో ఉన్నానని ఆమె తెలిపారు. బాలిక స్థాయి నుండి యుక్త వయసు వచ్చే నాటికి మానసిక ఒత్తిళ్లు అనేకం వస్తాయని వాటిని యుక్త వయసు దాటిన తర్వాత సమాజ పరిస్థితులు మరిన్ని పరీక్షలు పెడుతుందని వాటిని ఎదుర్కోవటానికి మనోధైర్యంతో చదువుకొని ముందుకు సాగటమే పరిష్కారమని ఆమె అన్నారు. మా తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేపట్టడం జరుగుతుందని అది మేము బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు మేము చేస్తున్న చిన్న ప్రయత్నమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు : సీడీపీఓ ఉషారాణి ఆదేశాలు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మాచవరం హై స్కూలు నందు సూపర్వైజర్ యు. ప్రభావతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం కు స్కూల్ ప్రధానోపాధ్యాయులు టీచర్స్ స్కూలు విద్యార్థినిలు . సూపర్వైజర్ ప్రభావతి వారి కీ బాలిక ను పుట్టానిద్దాం బ్రతకనిద్దాం చదివిద్దాం అనే నినాదం తో మనం బాలికలు చక్కగా చదువుకొని ఎవరీ కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలి అతర్వాత నే పెళ్లి చేసుకోవాలి బాలికలు ప్రతి విషయం లో ను ముందు ఉండాలి అని మోసమైనా మాటల నమ్మి జీవితం నాశనం చేసుకుంటూ వున్నారు కొందరు మీ స్నేహితులకు చిన్న వయసులో ఎవరికైనా పెళ్లి చేస్తుంటే 1098 కు కాల్ చేసి అడ్రస్ చెప్పవచ్చు మీ పేరు గోప్యంగా ఉంచుతారు ఇలా మీరు అందరూ సమాజం లో మంచిగా అభివృద్ధి చెందాలి అని తెలియ చేసారు సూపర్వైజర్ యు .ప్రభావతి. శైలజ. ప్రమీల. అనిత. నిర్మల పాల్గొన్నారు

బలపడుతోన్న "బిసి ఐక్యత భవన్"

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

విశాలాంధ్ర–కావలి: బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార సాధనే ఏకైక ఆశయంగా ఏర్పాటు కాబడిన బిసి ఐక్యత భవన్ ఆర్గనైజేషన్ రోజురోజుకు బలపడుతోంది. బీసీలకు రాజ్యాధికార సాధన పోరాటం కోసం తాము సైతం అంటూ అనేకమంది బిసి నాయకులు బిసి ఐక్యత భవన్ చేపట్టిన ఉద్యమంలో భాగస్వాములు అవుతూ రాజ్యాధికార సాధన నినాదాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి బీసీ ఐక్యత భవన్ లో బాధ్యతలు చేపడుతున్నారని బీసీ ఐక్యత భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని వరప్రసాదరావు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా మత్స్యకార వర్గానికి చెందిన ప్రళయ కావేరి శ్రీకాంత్ నియమితులు య్యారు.ప్రస్తుతం శ్రీకాంత్ తెలుగుదేశం కావలి రూరల్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు సేవలందిస్తున్నారు.అందరితో కలిసి పోతూ,అందరిని కలుపుకుపోతూ,అందరి చేత మనసున్న వ్యక్తిగా ఆయన పేరు సంపాదించుకున్నారు.నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండయ్య గారి పాలెం గ్రామానికి చెందిన ప్రసాద్ గౌడ్ ను నియమించడం జరిగింది. ప్రస్తుతం ప్రసాద్ గౌడ్ తెలుగుదేశం పార్టీ కొండయ్య వారి పాలెం వార్డ్ నెంబర్ గా, రూరల్ తెలుగు యువత కార్యదర్శిగా ప్రజాసేవలో ఉన్నారు.ప్రసాద్ గౌడ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా,బిసి రాజ్యాధికార పోరాట యోధుడుగా పేరు తెచ్చుకోవడం విశేషం.